

కోర్టు ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్: 06 శుక్రవారం సంపుటి: 29 సంచిక: 128

Beside Kamala grand
Main bazar markapuram
శ్రీలక్ష్మి డ్రెస్సెస్ వారి
నూతన ప్రారంభోత్సవ ఆహ్వానం
తేది : 06.06.2025

# అటవీశాఖ అధికారులపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కందుల



- అటవీ శాఖ అధికారులు గైర్హాజరు తో వనం మనం కార్యక్రమం రద్దు
- తర్లుపాడు, కొనకలమిట్ల, పొదిలి అటవీ శాఖ అధికారుల గైర్హాజరు నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం

అగ్నిన్యూస్,తర్లుపాడు(జూన్5): ప్రపంచ వన దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు మొక్కలు నాటాలని అవగాహన కల్పించాల్సింది పోయి ఏకంగా కార్యక్రమానికే అటవీ శాఖ అధికారులు డుమ్మా కొట్టారని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పొదిలి, కొనకనమిట్ల, తర్లుపాడు మండలాలలో అటవీ శాఖ అధికారులు మరింత నిర్లక్ష్యంగా ఉన్నారని అసహనం వ్యక్తం చేశారు.తర్లుపాడు మండలం లోని కలుజువ్వల పాడు గ్రామం లో వనం మనం కార్యక్రమం లో భాగంగా విచ్చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అటవీ శాఖ అధికారులు గైర్హాజరు అవడంతో వనం మనం కార్యక్రమంను రద్దుచేసారు.అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మీడియాతోమాట్లాడుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన అటవీశాఖ అధికారులపై ఉన్నత అదికారులకు ఫిర్యాదు చేస్తున్నట్టు తెలిపారు. వైసిపి తొత్తుల్లా అటవీ శాఖఅధికారులు వ్యవహరిస్తున్నారని వారితో కుమ్మకై వ్యాపారాలు చేస్తున్నారని,వనం మనం కార్యక్రమాన్ని అబాసు పాలు చేసేందుకు అధికారులు ఇలా చేసారని అంత తేలిగ్గా ఈ విషయాన్ని విడిచిపెట్టమని ఎమ్మెల్యే నారాయణరెడ్డి అటవీ శాఖ అధికారులకు వార్నింగ్ ఇచ్చారు.పర్యావరణాన్ని కాపాడాల్సిన అధికారులు ఇలా చెయ్యటం ఏమిటని పర్యావరణం పై ప్రజలకు అవగాహన కల్పించి,ప్రపంచం మొత్తం ఈరోజు పర్యావరణం పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంటే ఇక్కడ అటవీ శాఖ అధికారులు 2లో

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



## చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం
## నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్5): ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో వనం - మనం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈసందర్బంగా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలను నాటారు.అనంతరం ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, ప్రజలలో అవగాహన పెంచాలని, కూటమి ప్రభుత్వ పిలుపుతో ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా 2లో

# పర్యావరణ రక్షణ, పచ్చదనం పెంపుపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా




అగ్నిన్యూస్,ఒంగోలు(జూన్5): పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పచ్చదనాన్ని పెంచడంపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణదినోత్సవం సందర్భంగా వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం ఒంగోలు మినీ స్టేడియం ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ,ఒంగోలు మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాలుష్య కారక ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలనే లక్ష్యంతో ఈఏడాది ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కరోజే ఒక కోటి మొక్కలు నాటేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలో నాలుగు లక్షల పదివేల మొక్కలు ఒక్కరోజే నాటేలా కార్యాచరణ రూపొందించామన్నారు. ఈ ఏడాదిలో జిల్లాలో 35 లక్షల 2లో

RK అగ్ని న్యూస్ The Power Of Truth



## కోర్టు ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**మొదటి పేజి తరువాయి ....**

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్5): పట్టణంలోని కోర్టు ఆవరణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి దేవేంద్ర రెడ్డి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కిషోర్ కుమార్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆలీ జహీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాజడ్జి దేవేంద్ర రెడ్డి మాట్లాడుతూ మొక్కలు మనకు ప్రాణాధారమని ఆక్సిజన్ అందించడానికి తోడ్పడ తాయన్నారు.జడ్జి కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతమున్న గ్లోబల్ వార్మింగ్ వల్ల కాలుష్యం పెరిగిందని మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కాలుష్య నివారణకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయవాదులు చౌడేశ్వరావు, వెలుగొండయ్య, జహీర్, మల్లికార్జున రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, పి ఎల్ వి బాషా పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణ, పచ్చదనం పెంపుపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలి

**మొదటి పేజి తరువాయి ....**

కు పైగా మొక్కలు నాటేలా దృష్టి పెట్టామన్నారు. తద్వారా జిల్లాలో ప్రస్తుతం 36% గా ఉన్న అటవీ విస్తీర్ణాన్ని ఏడాది 50 శాతానికి పెంచేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవటంపైనే మానవజాతి మనుగడ ఆధారపడి ఉందన్నారు. ఈ విషయాన్ని ఆనాడే అశోక చక్రవర్తి గుర్తించి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నటించినట్లు చెప్పారు.మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో పచ్చదనాన్ని పెంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు.పర్యావరణాన్ని కాపాడు కోవాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆమెపిలుపునిచ్చారు.పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యత తీసుకుంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారి చేత ఈ సందర్భంగా కలెక్టర్ ఇతర అతిధులు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారికి మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ ( సోషల్ ఫారెస్ట్ ) రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, స్టెప్ సీఈఓ శ్రీమన్నారాయణ, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. కేంద్రీయ విద్యాలయంలోనూ....స్థానిక కేంద్రీయ విద్యాలయం లోనూ జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు.ఏక్ పేడ్ మా కే నామ్ ( తల్లి పేరుతో ఒక మొక్క ) అనే నినాదంతోకలెక్టర్ తో కలిసి విద్యార్థులు కూడా మొక్కలు నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ఒక అలవాటుగా,బాధ్యతగా చిన్ననాటి నుంచేచేసుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. మొక్కలు నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని చెప్పారుకాగా ప్రకాశం భవనం ప్రాంగణంలో డిఆర్ఓ పి.చిన ఓబులేసు, డిఎస్ఓ పద్మశ్రీ ,పరిపాలన అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు,తన కార్యాలయ ప్రాంగణంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న,ఇతర ఉద్యోగులు మొక్కలు నాటారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**మొదటి పేజి తరువాయి ....**

భావించి మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ ను తరిమివేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, అటవీ శాఖ సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారులపై అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కందుల

**మొదటి పేజి తరువాయి ....**

దీనికి భిన్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా డిఎఫ్ఓ కునిర్లక్ష్యం వహించిన అధికారులపై పిర్యాదు చేశారు. వైసిపీ నాయకులతో వ్యాపారం చేస్తున్న వారిపై ప్రత్యేక కమిటీ వేసి తగు చర్యలు తీసుకోవాలని డిఎఫ్ఓ కు చరవాణిలో తెలిపారు. ఈ విషయాన్నీ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుపోయి విధులపై నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. మొత్తానికి నిర్లక్ష్యం వహించిన అటవీ శాఖ అధికారులపై ఏలాంటి చర్యలు తీసుకుంటారోతెలియాలంటే వేచిచూడాల్సిందే.

## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవము




అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్5): పర్యావరణ దినోత్సవము సందర్భముగా వాసవి విజన్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరి, ట్రెజరర్ బేబీ బొంతల హర్షితల ద్వారా జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ లో మొక్కలు నాటడము జరిగినది.ఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్ లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి మోటపోతుల కిషోర్ బాబు, ట్రెజరర్ దారా సుబ్బారావు, రీజియన్ చైర్ పర్సన్ నారాయణం వెంకటేశ్వర్లు, ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దేసు వెంకట ప్రసాదరావు,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు వెలుగూరి వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షులు గుర్రం రామారావు, బేబీ బొంతల హర్షిత,బొంతల హరికృష్ణ మరి కొంతమంది ప్రముఖులు పాల్గొన్నారు.

## 3వ రాష్ట్ర కౌన్సిల్ మహా సభలకు తరలి వెళ్తున్న మార్కాపురం తాలూకా కార్యవర్గ సభ్యులు



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్5): విజయవాడలో రాష్ట్ర వ్యాప్తంగా ఏ.పీ.జి. ఈ.ఏ 3వ రాష్ట్ర కౌన్సిల్ మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మార్కాపురం యూనిట్ తాలూకా అధ్యక్షులు కొల్లి చెంచిరెడ్డి ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగులుపెద్ద ఎత్తున హాజరవుతున్నారు.చలో విజయవాడ కార్యక్రమానికి తాలూకా అధ్యక్షుడు కొల్లి చెంచిరెడ్డి, సెక్రటరీ బండి వెంకటేశ్వరరావు, ట్రెజరర్ బుడే సాహెబ్, కార్యవర్గ సభ్యులు ఖాన్, కోమలి, శేఖర్, శివ కుమార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది సందర్భంగా వేడుకలు



అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్5): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గం నందు పలు ప్రాంతాల్లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగా ఇంటి ముంగిళ్ళ లో ముగ్గులు వేసి, దీపావళి పండుగ ప్రతిబింబించేలా టపాసులు కాల్చి సంతోషంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, మార్కాపురం మార్కెట్ యార్డు డైరెక్టర్ పిన్నెబోయిన లక్ష్మీ రాజ్యం, మార్కాపురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పూజ లక్ష్మి, జిల్లా లీగల్ సెల్ జాయింట్ సెక్రటరీ శైలజ, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, కంబం వెంకట రమణ, బెల్లంకొండ రామకృష్ణ, సుబ్బిశెట్టి, తిరుపాలు, ప్రసాద్, శివ సింగ్, సునీల్, మహేష్, శ్రీను, రొడ్డా శ్రీను, యుద్ధం శ్రీను, దరిమడుగు రమేష్, మారబత్తిన స్వాములు, పసుపులేటి కోటేశ్వరరావు, బోడపాటి సుధాకర్, చీద సుమంత్, పాశం కొండయ్య, జనసేన వీర మహిళలు మాజీ ఎం.పి.పి వెలిశెట్టి విజయగౌరి, సూరే సువర్ణ, గుంటూ కళావతి, సోమరౌతు సావిత్రి, ఆకుపాటి తిరుపతమ్మ, మీనా, కల్యాణి, లక్ష్మీ, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నికరంపల్లి లో పర్యావరణం పైన అవగాహన




అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 5):మండలంలోని నికరంపల్లి గ్రామం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నికరంపల్లి గ్రామ ప్రజల నందు వారికి పర్యావరణం పైన అవగాహన కల్పిస్తూ యం పి యు పి పాఠశాల నందు పర్యావరణంపై నికరంపల్లి గ్రామ సర్పంచ్ గోగిరెడ్డి పార్వతమ్మ మొక్కలు నాటే కార్యమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ముఖ్యంగా నికరంపల్లి సచివాలయం సిబ్బంది పాల్గొని పర్యావరణం గురించి మొక్కలు చెట్లు యొక్క ఆవశ్యకతను తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నికరంపల్లి గ్రామం ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని మొక్కలను నాటాలి.....




అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్5): ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మార్కాపురం మండలం దరిమడుగు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వనం - మనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, కూటమి ప్రభుత్వ పిలుపుతో ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ ను తరిమివేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సంపంగుల సుబ్బారావు ,ఫీల్డ్ అసిస్టెంట్ దూదేకుల కాసిం టిడిపి నాయకులు జవ్వాజి మల్లికార్జున రెడ్డి ,ముదిరెడ్డి భాస్కర్ రెడ్డి, అశోక్ రెడ్డి, డీలర్ గంగరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## పదోన్నతి కి గుర్తుగా పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం - యంఇఓలు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్5):ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా వనం మనం కార్యక్రమం ద్వారా మండలంలోని అన్నిపాఠశాలలో ఉపాధ్యాయులు మొక్కలు నాటడం జరిగిందని యంఇఓ ఆంజనేయులు తెలిపారు. యర్రగొండపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబేద్కర్ నగర్ పాఠశాలలలో జరిగిన కార్యక్రమాలకు యంఇఓలు ముఖ్య అతిథులు గా హాజరై పదోన్నతి పై జడ్.పి.హెచ్.ఎస్ వై పాలెం ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన నాగరాణి తో గుర్తుగా మొక్కలు నాటించి స్ఫూర్తి దాయకంగా నిలిచారు.యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ వృక్షోరక్షతి రక్షితః అని ఆర్యోక్తి , వృక్షాలను కాపాడితే అవే మనల్ని కాపాడుతాయి , మారుతున్న కాలాలకనుగుణంగా ఎండతీవ్రత పెరిగిపోతుందని , వర్షాభవ పరిస్థితి నెలకొంటున్నదనీ , మనం చెట్లను పెంచటం వల్ల ఇలాంటి విపత్కర పరిస్థితి నుంచి తప్పించు కోవచ్చున్నారు.పిల్లలకు పాఠశాలలో ప్రతిరోజూ ఏదో ఒక సమయం లో తోటపనిపై అవగాహన కల్పించాలని , మొక్కల పెంపకం, రక్షణ గురించి అవగాహన కల్పించాలనీ , మొక్కల పెంపకం లో ఉత్సుకత చూపిన వారికి , ఎక్కువ మొక్కలు పెంచిన వారికి ప్రోత్సాహకాలు ప్రకటించాలనీ సూచించారు.పుట్టినరోజు పండుగలకు బిస్కెట్లు చాక్లెట్ పంచటంతో పాటు పాఠశాలలలోనో , ఇంటి వద్దనో , తోటలోనో ఎక్కడో ఓ చోట మొక్కలు పెంచే సంప్రదాయం అలవాటు చేయాలని పిలుపునిచ్చారు. మరో యంఇఓ మల్లూ నాయక్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంపకం ఒక ఉద్యమ స్ఫూర్తిగా పెట్టుకోవాలనీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తర్ఫీదు నివ్వాలనీ పిలుపునిచ్చారు ప్రతీ పాఠశాలలో వీలైనన్ని మొక్కలు నాటుతామని ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో యంఇఓలతో పాటు ప్రధానోపాధ్యాయులు నాగమణి, శ్రీ చెన్నకేశవస్వామి , ఉపాధ్యాయులు శేషారావు ,పోలమ్మ యోగా నాయక్, తిరుపతి నాయక్, గ్రంథ పాలకురాలు ఝాన్సీ తల్లిదండ్రుల కమిటీ సభ్యులు , సి ఆర్ యం టీ లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రభుత్వ కార్యాలయాలు కూడా పచ్చదనంతో నిండాలి



### తెదేపా ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్5): పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వనం – మనం కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో చెట్లను నాటాలని, ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, కార్యాలయ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వెన్నా వారి వివాహ వేడుకలో ఇంచార్జి ఎరిక్షన్ బాబు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్5): మండలంలోని గంజివారిపల్లి గ్రామంలో వెన్నా వారి వివాహ వేడుకలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్ రావు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.




ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్5): ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా గిద్దలూరు మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో కోర్టుల ప్రాంగణం నందు జరిగిన కార్యక్రమంనకు గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి.కె. భరత్ చంద్రఅధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచంలోని జనాభా ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్య పర్యావరణ సమతుల్యత అని, పర్యావరణ పరిరక్షణకై మొక్కలు నాటడమే కాక వాటిని శ్రద్ధగా పెంచాలని, వాతావరణ ఉష్ణోగ్రతలు ఎక్కువైపోతున్నాయని, కావున ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వస్తువులను కాని, కవర్లను కాని వినియోగించడం పూర్తిగా మానుకోవాలన్నారు. వ్యర్థ ఆహార పదార్థాలతో కూడిన ప్లాస్టిక్ కవర్లను తిన్న జంతువులు అవి అరగక చనిపోతున్నాయని,ప్లాస్టిక్ కవర్లలో వేడి పదార్థములను నిలువచేసి తినటం వలన మనుషులు భయంకరమైన క్యాన్సర్ వ్యాధికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్లాస్టిక్ వస్తువులను ,కవర్ల వాడకం మానివేసి రక్షణ పొందాలన్నారు. ఎక్కువగా మొక్కలు నాటి ఎక్కువ ఆక్సిజన్ ను అందించడం ద్వారా భావితరాలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణమును అందించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. నీటి వ్యర్థాన్ని అరికట్టాలని హితవు పలికారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చని మొక్కలు ఎంతో సహాయం చేస్తాయని, సరైన వర్షాలు పడతాయని తెలియజేశారు. కోర్ట్ ప్రాంగణంలో పండ్ల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి .ఎన్. శేషశయనా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బొడ్డు. ప్రకాష్, సీనియర్ న్యాయవాదులు యస్.వి. భాస్కరరావు, కె.హిమశేఖర్ రెడ్డి ,ఏ. తిరుమల ప్రసాద్, యు.మల్లికార్జున రావు, చల్లగాలి పోలయ్య, కటారు పోలయ్య, డి సిద్దయ్య, జూనియర్ న్యాయవాదులు జె.రంగ మోహన్, వి .బాలకృష్ణ, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె. అరుణకుమారి ,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధన రావు ,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమ శిక్షణ కమిటీ సభ్యులుగా ఎన్నికైన సయ్యద్ జావీద్ అన్వర్



### – శుభాకాంక్షలు తెలిపిన నాయకులు,కార్యకర్తలు

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్5):రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా మార్కాపురం నియోజకవర్గం ఇంచార్జ్,ప్రముఖ న్యాయవాది సయ్యద్ జావిద్ అన్వర్ ఎన్నికయ్యారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి అధికారిక ఉత్తర్వులు వెలుపడ్డాయి. ఈ సందర్భంగా సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో ఈ పదవి రావడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,సోనియా గాంధి,బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ,ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్,ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి,ఏఐసీసీ సెక్రటరీ డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్,ఏపీ సి సి ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి రావడం వల్ల పూర్తి బాధ్యత తో తప్పకుండ పూర్తిస్థాయిలో పని చేసి ఆ పదవికి వన్నె తెస్తానని తెలిపారు..నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి అండగా ఉంటానని తెలిపారు.

RK అగ్ని న్యూస్ The Power Of Truth



# నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ఒక మొక్క నాటుదాం



## – శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్ 5): ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని మార్కెట్ యార్డులో వన మహోత్సవంలో శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి అటవీ శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి ఒక మొక్క నాటాలని దీని ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని మొక్కలు లేకపోతే జీవజాతికే ప్రమాదమని ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి పచ్చదనాన్ని అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లు వక్కలగడ్డ మల్లికార్జున, పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం,33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, మార్కాపురం మున్సిపల్ కమిషనర్ నారాయణరావు, డిఎఫ్ఓ, అటవీశాఖ అధికారులు అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద యాచవరం గ్రామంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్5): మండలంలోని పెద్ద యాచావరం గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ లో భాగంగా ప్రీ-ఖరీఫ్ కార్యక్రమాన్ని కె.వి.కె నోడల్ ఆఫీసర్ డా. జి. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతు రాబోయే ఖరీఫ్ కు రైతులు ఏవిధంగా శాస్త్రవేత్తల సలహాలతో చేసుకోవాలో తెలిపారు. అదేవిధంగా కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల అభ్యున్నతికి చేయూతగా అందించే వివిధ రకాల పథకాల గురించి ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు. భూసార పరీక్షలను ఖరీఫ్ సాగుకు ముందే చేయించుకొని ఖరీఫ్ సాగుకు సన్నద్ధం అవ్వాలని సూచించారు.డా.జి. రమేష్ సేద్య విభాగం శాస్త్రవేత్త మాట్లాడుతూ ఖరీఫ్ సాగుకు సన్నద్ధమయ్యే రైతులు ముందుగా వారి వారి పొలాలను లోదుక్కులు చేపట్టాలని తద్వారా భూమి నుండి ఆశించే వేరు కుళ్ళు తెగుళ్ళల నుండి పంటలు రక్షించుకోవచ్చునని, అంతేకాకుండా కలుపును కూడా సమర్థవంతంగా అరికట్టవచ్చునని తెలిపారు. అదేవిధంగా ప్రత్తిలో వచ్చే ఎండు తెగులు, మిరపలో వేరుపురుగు,కందిలో కాయ ఈగ,మారుక మచ్చల పురుగు నివారణకు సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను వివరించారు.మార్కాపురం ఏ.డి.ఏ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ఈ పంట నమోదు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే వివిధ పథకాల వివరాలను తెలియజేసారు. రైతులకు 50% సబ్సిడీ లో పచ్చరొట్టే ఎరువులకు సంబందించిన విత్తనాలను అందజేస్తున్నట్లు తెలిపారు.ఏపీ యం ఈ డి పి పి. వి. రమణ మాట్లాడుతూ ఈ గ్రామాలలో ఏ ఏ పంటలు అనుకూలంగా ఉంటాయి, ఏ పంటలను సాగు చేసుకోవాలి వాటిలో యాజమాన్య పద్ధతులను ఎలా చేపట్టాలో తెలియజేశారు. అదేవిధంగా ఏ ఉద్యానవన పంటలకు సబ్సిడీ వస్తుంది, అవి ఎవరికి వర్తిస్తాయో తెలియజేశారు.డ్రిప్ పరికరాలు రిజిస్ట్రేషన్ చేయించుకొని సబ్సిడీ ద్వారా రైతులు డ్రిప్ పొందాలని తెలిపారు. ఇంకా రైతులకు వివిధ సీజనలో అవసరమైన రైతు శిక్షణా కార్యక్రమాలను అందజేస్తామని తెలియజేశారు. అదేవిధంగా ఆయా అనుబంధ శాఖల అధికారులు ఈ కార్యక్రమం ద్వారా వారు అందించే సేవలను గురించి రైతులకు క్లుప్తంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు స్వయంగా వారి వారి సమస్యలను నేరుగా అధికారులకు వివరించి వారి సమస్యలకు పరిష్కారాని పొందగలిగారు.ఈ కార్యక్రమంలో కె వి కే.నుండి టీ. మానస సబ్జెక్టు మ్యాటర్ స్పెషలిస్ట్, డా యు.రాజకుమార్ ప్రధాన శాస్త్రావేత హైదరాబాద్, పెద్ద యాచవరం గ్రామ సెక్రటేటరీ, గ్రామ పశుసంబంధ అధికారి, గ్రామ ఉద్యన సహాయకురాలు, వివిధ అనుబంధ శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి యోగా పోటీలు



అగ్ని న్యూస్,మార్కాపురం (జూన్. 5): యోగాంధ్ర 2025 లో భాగంగా మార్కాపురం మండల స్థాయి యోగా పోటీలు గురువారం ఎంపిడిఓ ఆఫీస్ సమావేశపు హాలులో నిర్వహించారు. యోగా గురువు సిరిగిరి చలపతిరావు పర్యవేక్షణలో ఈ కాంపిటీషన్స్ నిర్వహించిన ఈ గ్రామస్థాయి పోటీలలో 10 నుండి 18 సంవత్సరములు , 19 సం. నుండి 35 సంలు, 2 విభాగాలు, మహిళలు, బాలబాలికలు వివిధ కార్యక్రమంలో పోటీలను పాటలను గ్రూపు పాటలను, గ్రూప్ యోగా నిర్వహించారు. వీరిలో గ్రూపు యోగ నిర్వహిస్తున్న 10 నుండి 18 సంవత్సరముల బాలబాలికలు, 19 నుండి 35 సంవత్సరముల లోపు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వై భాగ్యవతి, పంచాయతీ కార్యదర్శులు గ్రామస్థాయిలోని వెలుగు ఏపిఎం ,వారి సిబ్బంది యోగా గురువు సిరిగిరి చలపతి రావు లు పాల్గొన్నారు.

# యం ఈ ఓ కార్యాలయంలో పర్యావరణ దినోత్సవం



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జూన్5):అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పునస్కరించుకుని పెద్దారవీడు మండల విద్యాశాఖ కార్యాలయం నందు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, గొట్టం శ్రీనివాసరెడ్డి తదితర మండల నాయకులు, మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం, మండల విద్యాశాఖ అధికారులు పి శ్రీనివాసులు, ఎస్ వి సి హెచ్ సుబ్రహ్మణ్యం,మండల విద్యా శాఖ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటటం జరిగింది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో:

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



– మండల కన్వీనర్ మెట్టు శ్రీనివాస రెడ్డి


అగ్ని న్యూస్,పెద్దారవీడు (జూన్ 5): మండలంలోని దేవరాజు గట్టు గ్రామంలో నిర్వహించిన వనం – మనం కార్యక్రమంలో స్థానిక సచివాలయం ఆవరణలో మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు లక్ష్మి శ్రీనివాస రెడ్డి పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ప్రజలకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాలని,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మురళి, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే తాటిపర్తి పరామర్శ



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్5): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యర్రగొండపాలెం ఉదయ్ రవీంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఒంటెరు గోవిందు,మల్లాది ఎల్లయ్య,కొనంగి రాజ్యయ్య లను యర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ గురువారం పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ లను కోరారు. పరామర్శలో ఆయన వెంట మండల ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు ఉన్నారు.

Certified Mutual Fund Distributor & Financial Consultant



RAMESH MAGULURI
Cell: +91 90193 19694

Services:
- Mutual Funds (SIP/SWP/Lumpsum/Combo Plans/STP/Goal Based Investments)
- Mini PMS
- All Kind of Insurances
- Financial Planning
- Review of Portfolio in Regular intervals
- Handholding until u reach ur financial goals
- Free Consultation

## ఆనారోగ్యంతో బాధపడే వారికీ, ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయనిధి




అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్5): ఆనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తం అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్స్ లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చునన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ అనేకమంది పేద ప్రజలు ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారని వారికీ అండగా నిలవాలన్నదే చంద్రన్న కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమస్య వచ్చిన కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 2,54,046,48 -00 లు (అక్షరాల రెండు కోట్ల యాభై నాలుగు లక్షల నాలుగు వేల ఆరువందల నలభై ఎనిమిది రూపాయలు) అందచేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం చేసిన మంచి ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు.గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గురువారం ఉదయం నియోజక వర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 55 మందికీ 5 విడతగా మంజూరు అయిన, రూ, 56,78,882-00 ల అక్షరాల యాభై ఆరు లక్షల డెబ్బై ఎనిమిది వేల ఎనిమిది వందల ఎనబై రెండు రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ది పొందిన వారిలో అర్ధవీడు మండలం నుండి కత్తి కామేశ్వరి, కందుకూరు, రూ.25,000,రవ్వ భాగ్య లక్ష్మి, యాచవరం, రూ.30,786,గువ్వల వెంకట రమేష్, బొల్లుపల్లి రూ.1,57,200, షేక్ పెద్ద మస్తాన్, గన్నేపల్లి, రూ.17,114, షేక్ రసూల్, మగుటూరు, రూ.33,678, దుమవాత్ హనిమే నాయక్, మగుటూరు, రూ.40,000,బెస్తవారిపేట మండలం షేక్ చిన్న ఖాసిం పీర, బెస్తవారిపేట, రూ.1,05,650,ఒబిలబోయిన చిన్న రాజయ్య, పిట్టికాయగుళ్ళ, రూ.2,07,029,దేగుపాటి కాశయ్య, శిగారపల్లి రూ.48,795,కోడె నాగమణి, బెస్తవారిపేట, రూ.27,734,కామిరెడ్డి రాజకుమార్ రెడ్డి, వంగపాడు, రూ.1,36,204,బైనగారి శ్రీనివాసులు, బెస్తవారిపేట, రూ.89,684,నాగిరెడ్డి శివ రెడ్డి, పందిళ్లపల్లి, రూ.2,84,518,లాకా బాల కొండయ్య, వంగపాడు, రూ.60,000,కంచర్ల శంకర్ రావు, బెస్తవారిపేట, రూ.3,48,800,కొళ శ్రీనివాసులు, కోత్తపేట, రూ.57,500,కంభం మండలం నుసుల్లపల్లి ఈశ్వర్, లింగోజిపల్లి, రూ.20,000, నల్లం చంద్రమౌళి, రావిపాడు, రూ.54,799,సైరెడ్డి బాల సుబ్బారెడ్డి, కందులపురం, రూ.98,693,షేక్ ఖాసిం పీర, కంభం, రూ.1,86,644,షేక్ అస్మా, హజారత్ గూడెం, రూ.20,000,షేక్ అబ్దుల్ రసూల్,కందుల పురం, రూ.81,799, గుర్రం సాయి సుమ, హజారత్ గూడెం, రూ.23,063,షేక్ నాయబ్ రసూల్, తురిమేళ్ళ రూ.99,920, గిద్దలూరు మండలం,టౌన్ సలీంద్ర నారాయణ, గిద్దలూరు టౌన్, రూ.20,524, బలుస వెంకట నారాయణ,గిద్దలూరు టౌన్, రూ.70,000,బరెడ్డి రమణ రెడ్డి, గిద్దలూరు టౌన్, రూ,73,300, జనార్ధన్ రావు, గిద్దలూరు టౌన్, రూ.1,00,457,నాదెళ్ళ వెంకట రమణ, గిద్దలూరు టౌన్, రూ.60,105,షేక్ హసీనా, గిద్దలూరు టౌన్, రూ. 1,15,745,పిక్కిలి ఓబులమ్మ, గిద్దలూరు టౌన్, రూ.1,12,000,కామసాని రామక్రిష్ణ రెడ్డి, గిద్దలూరు టౌన్, రూ.1,95,999,పందిళ్లపల్లి శివ పార్వతి, గిద్దలూరు టౌన్, రూ.30,786,సోమిరేడి పోలి రెడ్డి, క్రిష్ణంశెట్టిపల్లి, రూ.1,45,329, తంబుర నాగేంద్ర చారి, ముండ్లపాడు, రూ.25,263, కంచంరెడ్డిలక్ష్మిరెడ్డి,నరవరూ.76,961,భుపాని భూపాల్, క్రిష్ణంశెట్టిపల్లి, రూ.84,229, పసుపుల మూడవ,ఓబయ్య, తిమ్మాపురం, రూ.2,12,139, పాలకొలను భూపాల్ రెడ్డి, నరవ, రూ.18,000,బుడత మధుసూధన్ రావు, సజీవరావుపేట, రూ.4,69,165,పాలకొలను వెంకట రెడ్డి, నరవ, రూ.38,280,కురుకుందు శశాంక్, ముండ్లపాడు, రూ.94,370,పెండుకురి ఆది లక్ష్మి, బురుజుపల్లి, రూ.25,524,భునేబోయిన లక్ష్మి దేవి, నరవ బయనపల్లి, రూ.19,119, పెట్లవాత్ కౌసల్య బాయి, దిగువమెట్ట తాండ, రూ.37,000, రాచర్ల మండలం నుండి గొంటు అభిరామ్ రెడ్డి, సత్యవోలు, రూ.85,695, మిట్టటి బాల కోటారెడ్డి,ఒద్దులవాగుపల్లి, రూ.1,39,581,మొత్తుకూరి మోహన్, జే పి చెరువు, రూ.83,644, చిక్కుడు చిన్న వెంకటేశ్వర్లు, పలుగుంటిపల్లి, రూ.99,000, గోపవరం రంగస్వామి రెడ్డి,రాచర్ల, రూ.50,650,పెట్ల జ్యోతిర్మై, కొత్తూరు, రూ.1,60,000,కొమరోలు మండలం మజ్జారి చంద్ర వంశి, కురాకుపల్లి రూ.3,21,421,ఇసుకల సందీప్ రాజ్, కొమరోలు, రూ.2,15,502,జక్కం ప్రసాద్, రౌతుపల్లి, రూ.95,059,బత్తుల రాజేశ్వరమ్మ, తాటిచెర్ల, రూ.1,49,425 లు ఉన్నారు.

## రైల్వే శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ లెవెల్ క్రాసింగ్ అవగాహన వారోత్సవాలు




అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్5): పట్టణంలో రైల్వే శాఖ ఆదేశాల మేరకు రైల్వే ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రంగస్వామి, రైల్వే రక్షక దళం సబ్ ఇన్స్పెక్టర్ కే పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో గిద్దలూరు పట్టణంలోని పాముల పల్లె గేట్, రాచర్ల గేట్ చుట్టుపక్కల ప్రజలకు, పశువుల కాపరులకు రైతులకు రైల్వే శాఖ వారు అంతర్జాతీయ లెవెల్ క్రాసింగ్ అవగాహన వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ ఆధ్వర్యంలో మే 28వ తేదీ నుండి జూన్ 5వ తేదీ వరకు అంతర్జాతీయ లెవెల్ క్రాసింగ్ అవగాహన వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు తెలియజేశారు. రైల్వే లెవెల్ క్రాసింగ్ గేట్లు దాటేటప్పుడు తగు భద్రత నియమాలను పాటించాలని, కాలం విలువైనది అని, ప్రాణం అంతకంటే విలువైనదని తిరిగి తీసుకుని రాలేనిదని అన్నారు. మీ భద్రత - మా ధ్యేయం అని తెలియజేశారు. రైలు పట్టాల వెంబడి పశువులను మేతకు ఎవ్వరూ తోలుకొని వెళ్లవద్దని, మీరు పశువులను రైలు పట్టాల వెంబడి మేతకు తీసుకెళ్లినప్పుడు నోరులేని మూగ జీవాలు ప్రమాదానికి గురై చనిపోతుంటాయని దీనివల్ల మీకు నష్టం జరుగుతుందని తెలిపారు.రైలు కానీ గూడ్స్ కానీ వెళ్లేటప్పుడు రైలు పట్టాలను, గేట్ క్రింద నుండి వాహనాలను తీసుకొని వెళ్లరాదని అలాగే మూగజీవాలు కూడా వాటి కిందపడి రైలుకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని దీనివల్ల భారీగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుందని దయచేసి ఎవ్వరూ పశువులను మేతకు రైలు పట్టాల వెంబడి కానీ రైలు వెళ్ళు ప్రాంతానికి దగ్గరగా గాని తీసుకొని వెళ్లకుండా దూరంగా పశువులను మేతకు తీసుకొని వెళ్లాలని కోరారు. ఒకవేళ ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తే వారిపైన చట్టపరమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ ఎస్. శేషయ్య, ఇంజనీరింగ్ స్టాప్ వెంకటేశ్వర్లు, భాస్కర్, పాయింట్స్ మెన్ ఎలీషా, సిద్దయ్య, రైల్వే సిబ్బంది, పశువుల కాపరులు, రైతులు, పట్టణ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## వైసిపి నాయకుల వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్5):వైసిపి నాయకుల వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.మార్కాపురం పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ నిన్న వైసీపీ నాయకులు వెన్నుపోటు దినం నిర్వహించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని సొంత బాబాయిని గొడ్డలిపోటు వేసి బాబాయ్ కి వెన్నుపోటు పొడిచారని అది ఇంకా ప్రజలు మరువలేదని గుర్తు చేశారు.ఇటీవల జరిగిన మార్కాపురం పట్టణంలోని ఎంకరోచ్మెంట్లలో అవినీతి జరిగిందని వైసీపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేయడచేటని ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.మార్కాపురం పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయం కార్యనిర్వహణాధికారి ని కూడా దూషిస్తున్నారని గత వైసిపి ప్రభుత్వం లో సుమారు 200 కోట్ల అవినీతి చెన్నకేశవ స్వామి భూములలో జరిగిందని దాన్ని తిరిగి స్వాధీనం చేసుకొనడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు.చివరకు రెవిన్యూ శాఖలోనే డీటీలను సైతం విమర్శిస్తున్నారు అని ఎఫ్బి షాపులలో అవినీతి జరిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని వారిపై కేసులు నమోదు చేస్తారని ఇది సాధారణ ప్రక్రియనని ప్రభుత్వ ఖజానా కాపాడటం అధికారుల బాధ్యతని గుర్తు చేశారు.ఇసుకలో ఏదో జరుగుతుందని వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారని గత వైసిపి ప్రభుత్వం 1500 రూపాయలు టన్ను ఇసుక అమ్మితే ఇప్పుడు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1200 రూపాయలకే ఇసుక అందిస్తున్నామని ఉచిత ఇసుక అంటున్నారని ట్రాన్స్పోర్ట్ చార్జీలు తదితర చార్జీలు మాత్రమే వసూలు చేస్తున్నారని అన్నారు.గత వైసిపి ప్రభుత్వం హయాంలో ప్రజా సమస్యలపై రోడ్లు ఎక్కితే చివరకు జైల్లో వేసి హింసించారని అటువంటిది మేము ఎక్కడ చేయలేదే అని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఒక్కొక్కటి బయటికి వస్తాయని వెయిట్ చేయాలని అన్నారు.ఇప్పటికైనా వైసీపీ నాయకులు తప్పుడు ఆరోపణలు మాని నిర్మాణాత్మక ప్రతిపక్ష హోదాలో మాట్లాడాలి అని సూచించారు. భవిష్యత్తులో ప్రతి అంశం పై చర్చిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో వక్కలగడ్డ రాధిక మల్లికార్జున, పట్టణ అధ్యక్షులు పటాన్ ఇబ్రహీం, డాక్టర్ మౌలాలి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, 33 వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, పఠాన్ ఖాన్, దొడ్డ రవి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో కోర్టుకు 5 మంది



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్5): మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులో ఐదుగురిని గురువారం గిద్దలూరు అర్బన్ సీఐ కే సురేష్ హాజరు పరిచారు.ఈ సందర్భంగా గిద్దలూరు అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి కే భరత్ చంద్ర డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇద్దరికీ 10,000 రూపాయలు జరిమానా, ఇద్దరికీ మూడు రోజులు, ఐదు రోజులు జైలు శిక్ష ,ఒకరికి 10000 రూపాయలు జరిమానా, ఆరునెలల వరకు ఎలాంటి వాహనాలు నడపకుండా లైసెన్స్ ను డిస్ క్వాలిఫై చేస్తూ చేస్తూ న్యాయమూర్తి తీర్పు వెల్లడించారు.

## ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణకు విధిగా కృషి చేయాలి



అగ్నిన్యూస్, మార్కాపురం(జూన్ 5): రాష్ట్రవ్యాప్త వనమహోత్సవంలో భాగంగా గురువారం మార్కాపురం మండలంలోని భూపతి పల్లి గ్రామంలో వనమహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విచ్చేసి మొక్కను నాటారు.రాబోవు తరంలో వృక్షాలు ఎంత విరివిగా నాటితే అంత ఆక్సిజన్ ఉత్పత్తి అవుతుందని, కరోనా లాంటి జబ్బులనే కాకుండా ప్రతి మనిషి ఆయురారోగ్యాలతో ఈ మొక్కలు ఉంచుతాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ మొక్కల సంరక్షణకు విధిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం తహసిల్దార్ కె చిరంజీవి, మండల అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్ రాజా, ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచి భూపతి పల్లి గొలమారు నాసరరెడ్డి, ఏపీ డి ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిర్మలాదేవి, ఏపీఓ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని మొక్కలను నాటాలి





## వై పాలెం ఇంచార్జి ఎరిక్షన్ బాబు

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జూన్5): ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా పెద్దారవీడు గ్రామంలోని కస్తూరిబా బాలికల కళాశాల ప్రాంగణంలో వనం – మనం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించే బాధ్యత తీసుకోవాలని, కూటమి ప్రభుత్వ పిలుపుతో ప్రతి ఒక్కరు కూడా తమ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని, ప్లాస్టిక్ ను తరిమివేయాలని పిలుపు నిచ్చారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి కాలుష్యాన్ని నివారించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మండలం మాజీ టిడిపి అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి జెడ్డా రవి, లింగాల అబ్రహం, ఎంపీడీవో జాన్ సుందరం, ఏపీవో సుజాత, మండల నాయకులు ఇండ్ల రామకృష్ణారెడ్డి, వెన్న వెంకటరెడ్డి, చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి, దండా వెంకటేశ్వర రెడ్డి, దుగ్గెంపూడి కొండారెడ్డి, ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, ఏరువా వెంకటనారాయణ రెడ్డి, కందుల కాశి రెడ్డి, వెన్న సుబ్బారెడ్డి, గొట్టం రామకృష్ణారెడ్డి, సింగారెడ్డిఅచ్చిరెడ్డి,కంచర్ల తిరుపాలు,అనేకల్లా శ్రీనివాసరెడ్డి, వెన్న వెంగళరెడ్డి,షేక్ కరీముల్లా, వెన్న సుబ్బారెడ్డి, గొట్టం రామనారాయణరెడ్డి, పోతిరెడ్డి వీరారెడ్డి, కందుల పోల్ రెడ్డి, దద్దనాల బాలచంద్రారెడ్డి, మద్దలకట్ట మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, జిల్లా బిజెపి నాయకులు జీవి రెడ్డి, జిల్లా జనసేన కార్యదర్శి చిన్న పాల్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్5):ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని గురువారం ఉదయం గిద్దలూరు పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రాంగణంలో ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు,నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుములఅశోక్ రెడ్డి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.

# దిల్ రాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఎం.ఎన్.రెడ్డి



అగ్నిన్యూస్,హైదరాబాద్(జూన్5): ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన దిల్ రాజును గురువారం పలువురు ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో ఉన్న దిల్ రాజు కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో డిఆర్ యుసి మెంబర్ ఎంఎన్ రెడ్డి, ఆర్ వి మూవీస్ అధినేత రామ్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దిల్ రాజుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల ఆయనకు బాధ్యతలు అప్పగించిన నేపథ్యంలో ఫిల్మ్ రంగాభివృద్ధికి తన నేతృత్వంలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సినిమా పరిశ్రమలో ఉన్న సమస్యలు, ప్రత్యేకించి చిన్న సినిమాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను ప్రస్తావించారు. చిన్న సినిమాలకు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో చిత్ర పరిశ్రమను మరింత బలోపేతం చేయాలి. చిన్న చిత్రాలకు మద్దతు ఇవ్వడం వల్ల నూతన దర్శకులు, నటులు వెలుగులోకి రావచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ముందడుగు వేయాలి అని అన్నారు. దిల్ రాజుతో సమావేశమైన వారంతా ఈ అభిప్రాయాలను వెల్లడిస్తూ, సినిమాల ప్రోత్సాహానికి, సాంకేతిక వనరుల అభివృద్ధికి ఆయన నాయకత్వంలో మంచి దిశగా మార్పులు జరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా దిల్ రాజు కూడా వారికి ధన్యవాదాలు తెలిపారు. తాను ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో నిర్వర్తిస్తానని, రాష్ట్రంలో సినిమా రంగానికి మంచి భవిష్యత్తు తీసుకొచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఏపిఓ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ వి రమణి

అగ్నిన్యూస్,తర్లుపాడు(జూన్5): మండల మహాత్మ జాతీయ ఉపాధి హామీ ఏపీఓ గా గురువారం ఎస్ వి రమణి గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం గిద్దలూరులో విధులు నిర్వహిస్తు బదిలీ పై తర్లుపాడులో ఆమె బాధ్యతలు చేపట్టారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)